# బుల్లితెరపై సుమలత



వెండితెరపై ఓ వెలుగు వెలిగిన కథానాయికలు... ఆ తర్వాత బుల్లితెరపై కనిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆ కోవ లోనే తెలుగువారి అభిమాన నటీమణిగా అందరి హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని పొందిన శ్రీమతి సుమలత కూడా చేరారు.జీటీవీలో నేటి నుంచి ప్రసారం కానున్న 'బతుకు జట్కా బండి' అనే వినూత్నమైన కార్యక్రమానికి ఆమె వ్యాఖ్యాతగా వ్యవహరించనున్నారు. హింస, దౌర్జన్యాలతో బలహీనుల గొంతు నొక్కే ఈ సమాజంలో పీడనకి, వేదనకి గురవుతున్న అభాగ్యులందరికీ ఓదార్పు నిచ్చే కార్యక్రమంగా ఈ కార్యక్రమం కొనసాగుతుందని, ఆశ్చర్యపరిచే కథ కానీ జీవితాలెన్నింటినో..ఈ కార్యక్రమం ద్వారా బుల్లితెర వీక్షకుల ముందుకు తెస్తున్నామని, ప్రతి గురు, శుక్రవారాల్లో రాత్రి 9.00గంటలకు ఈ కార్యక్రమం ప్రసారమవుతుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలియజేశారు.



సుమలత